ఆదివారం

ప్రజాశక్తి

ఫిబ్రవరి 24, 2002

క్లోనింగ్ జీవులు - కొత్త భయాలు

లోపలిపేజీలో
హ్యాపీ బర్త్‌డే

హ్యాపీ బర్త్‌డే

పేరు : ఎ. అనూష
వయస్సు : 6 సం॥, పుట్టిన తేది : 24-2-1996
తల్లిదండ్రులు : శంకరమ్మ, కృష్ణయ్య
చిరునామా: తుమ్మలూరు(గ్రా), మహేశ్వరం(మం), రంగారెడ్డి జిల్లా

పేరు : దివి స్వాతి (సోదరితో..)
వయస్సు : 7 సం॥, పుట్టిన తేది : 1-3-1995
తల్లిదండ్రులు : దివి ప్రభావతి, ప్రసాద్
చిరునామా : భట్టిప్రోలు (గ్రా & మం), గుంటూరు జిల్లా

పేరు : సయ్యద్ పర్వేజ్ అహ్మద్
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది :24-02-2001
తల్లిదండ్రులు : సయ్యద్ కౌసర్, తాహిర్ అహ్మద్
చిరునామా : 20/272, బికెఎం వీధి, కడప.

పేరు : రావూరు వెంకట సుమన వైమిష (తేజ)
వయస్సు : 2 సం॥, పుట్టిన తేది : 26-02-2000
తల్లిదండ్రులు : రావూరు సుస్మిత, శ్రీనివాసులు
చిరునామా : ఎన్.టి.ఆర్. నగర్, నెల్లూరు-2.

పేరు : మానుకొండ కౌసల్య
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది :27-02-2001
తల్లిదండ్రులు : మానుకొండ సౌజన్య, సురేంద్రనాథ్
చిరునామా : యడ్లపాడు, గుంటూరు జిల్లా.

పేరు : ఎస్. ప్రియాంక సౌజన్య
వయస్సు : 7 సం॥, పుట్టిన తేది :28-02-1995
తల్లిదండ్రులు : రత్నకుమారి, పృథ్వీరాజ్
చిరునామా : పాడేరు, విశాఖపట్నం.

పేరు : లోహిత్
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది : 1-03-2001
తల్లిదండ్రులు : రమా, కుమార్
చిరునామా: క్రాస్‌రోడ్, పాతపేట, పలమనేరు, చిత్తూరు జిల్లా

పేరు : శ్రీకాంత్
వయస్సు : 7 సం॥, పుట్టిన తేది : 1-03-1995
తల్లిదండ్రులు : అన్నపూర్ణ, మల్లికార్జున్
చిరునామా : బుధవారపేట, కర్నూల్.

పేరు : ఎం. దేదీప్య
వయస్సు : 4 సం॥, పుట్టిన తేది :27-02-1998
తల్లిదండ్రులు : మాధవి, బాలాజీగౌడ్
చిరునామా : రేఖపల్లి గ్రా॥, విఆర్ పురం మం॥ఖమ్మం జిల్లా

పేరు : శ్రీ జై (శ్రీ జయ్)
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది :26-02-2001
తల్లిదండ్రులు : శోభ, జయచంద్ర
చిరునామా : బ్యాంక్ కాలని, విజయవాడ.

పేరు : షేక్ ఆయిషా
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది :28-02-2001
తల్లిదండ్రులు : షేక్ ఆసిఫా, బాజీ
చిరునామా : శాయంపేట (గ్రా॥ & మం) వరంగల్

పేరు : పి. హేమంత్ కుమార్
వయస్సు : 2 సం॥, పుట్టిన తేది :28-02-1999
తల్లిదండ్రులు : శశికళ, కృష్ణమూర్తి
చిరునామా : గున్‌గల్ గ్రా॥, మం॥ యాచారం, రంగారెడ్డి జిల్లా

ల్లో
దా.
ాగా
ున
క్షలంటే ఎంతో కొంత భయం
ారు కూడా ఇలాంటి భయాల వల్ల
దర్భాలు కూడా ఉన్నాయి. అసలు
నవసరం. మీరు ఇప్పటి వరకు
ు, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షల
ే లేనిపోనివి ఊహించుకోకూడదు.
ిది ఒకసారి పునశ్చరణ చేసుకొని
న్నింటినీ అర్థమయ్యేలా రాస్తే
ానా పడనవసరం లేదు. కొద్దిగా
ల పునశ్చరణ మీద ఎక్కువ దృష్టి
ికి కూడా దూరంగా ఉండాలి.
లో ఏవైనా అనుమానాలు ఉంటే
ర్లతో గానీ, తల్లిదండ్రులతో గానీ
మార్కులు సాధించడానికి అవకాశం
ుకుండా ఇప్పటినుండి సబ్జెక్టులపై
వచ్చేవారం కలుద్దాం.

...హం

చదవడం, కవితలు రాయడం

పూర్తి చిరునామా : సన్నాఫ్ గడ్డం శంకర్, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్, భరత్‌రోడ్, కామారెడ్డి, నిజామాబాద్-503111

...ేరు : సిహెచ్. ప్రసాద్
...యస్సు : 14
...దువు : 10వ తరగతి
...ాబీలు : క్రికెట్, చెస్ ఆడటం, కలంస్నేహం
...ూర్తి చిరునామా : కేరాఫ్ బాపూ ...ద్యానికేతన్, అలమండ, జామి ...ుండలం, విజయనగరం జిల్లా

చిన్నారి చిత్రకారులు

ఎం. సాయి,
సిబిఎం హైస్కూల్, విశాఖపట్నం

జె. లక్ష్మణరావు,
జె. శాసనాం
10వ తరగతి
కంచిలి
(మండలం)
శ్రీకాకుళం జిల్లా

ఎన్. శివసాగర్,
5వ తరగతి
నాగార్జున
హైస్కూల్
జడ్చర్ల

వి. కైలాసమా,
9వ తరగతి
ఎ.పి.ఆర్.ఎస్
కంబగూడ

చుక్కలు కలపండి





రంగులు వేయండి

“ఆరోగ్య భాగ్యం - ఆహార సౌభాగ్యం”!

రుక్మిణి



“ఈ వరల్డు బ్యాంకు గారు మన రాష్ట్రం బాగుపడడం కోసం రెండు ఒరిజినల్ పథకాల్ని అందిస్తున్నారు. విజన్ 2020 - స్వర్ణాంధ్రను వెంటనే సాధించి పారేయడానికి అవి బాగా పనికి వస్తాయి - అదుగో - దాన్ని దృష్టిలో వుంచుకుని వెంటనే మీ జూనియర్, సీనియర్...నర్సూ, కాంపౌండరూ, కాపలాదారూ మొత్తంగా స్టాఫు రెండు గ్రూపులుగా విడిపోవాలె...”

ఆరోగ్యమంత్రిగారు చెప్పిన మాటలు విని మొత్తం డాక్టర్లందరూ హడలిపోయారు. రాష్ట్రం మొత్తం డాక్టర్లనీ... సిబ్బందినీ రెండు గుంపులుగా చేసి కొంపదీసి కొట్టుకోమంటాడా... కలబడమంటాడా... అవతలేమో రోగులూ... పేషంట్లాయే... ఇదెక్కడి ‘పీకులాట పథకంరా’ అని బుర్రలు తెగ బాదుకుంటున్నారు.

“అది కాదు - రెండు టీములుగా చేసి క్రికెటుగానీ ఆడిస్తారేమో... ప్రపంచ బ్యాంకాయె”! ఓ ముసలి డాక్టరు మూతి విరుస్తూ అన్నాడు.

“అమెరికోడు క్రికెటు ఆడడు... మన జాతీయ క్రీడ... ‘చెడుగుడు’ గ్యారంటీగా ఆడమంటారు చూడు - నేను రెడీ”! జబ్బలు చరుస్తూ కుర్ర డాక్టరు హుషారుగా అన్నాడు.

“మరయితే మన పేషంట్ల గతేంటమ్మా!” ముసలి డాక్టరుమొహం మటమట లాడించుకుంటూ ఈసడించాడు!

“అదే... అదే... అసలు మనం ఆడబోయేది పేషంట్లతోనే! దాన్లో గెలిచిన వాడు బతుకుతాడు - ఓడిన వాడిక అటకెక్కి ఆటలోకే రాడు - మటాష్!”

ఈ నవ్వుల కేరింతల మధ్య అసలు విషయం కాస్తా ఆడమ్‌స్మిత్ అండ్ కంపెనీ ఖరారు పత్రాలతో బయటపెట్టనే పెట్టింది - ఇపుడు ప్రధానంగా ప్రజలు జరుగురుగా స్వర్ణాంధ్ర సుఖాల వరకూ అనుభవించి పారేసే పథకాలు రెండే రెండు వాటి అమలే ఇప్పటి మొత్తం రాష్ట్ర మంత్రుల.... అధికార్లకు అగ్ని పరీక్ష... గగ్గోలు!

ఒకటి :- ఆరోగ్య భాగ్యం. రెండు :- ఆహార సౌభాగ్యం! అంతే-మరి వీటిని అనుకుని వీటి వెంబడే ఆనక ‘అందమె ఆనందం’ పథకం మాత్రం ఇంటర్నెట్-ఇ-గవర్నెన్స్-ద్వారా మిగిలంటూ పోయిన ప్రజలకందరికీ కలగజేయబడుతుంది. అదీ సంగతి!

డాక్టర్లందరూ బుద్ధిగా - మహ ఉత్సాహంగా రెండు గుంపులుగా ‘పొలో’మని విడిపోయినారు. ఎంతయినా ఆడమ్‌స్మిత్తాయె!

“ఆరోగ్యమే మహాభాగ్యం! ఎయిడ్స్ వ్యాధిలో రాష్ట్రం గొప్పగా ముందడుగులు వేసి ప్రథమ స్థానంలో నిలబడడం ముప్పుకు దారి తీస్తుంది. మొత్తానికి మొత్తం జనాభా ఈ ఎయిడ్స్ దెబ్బకు తుడిచి పెట్టుకుపోతే మనం ఇతర దేశాల్నుండి తెచ్చుకున్న నలభై యాభై వేల కోట్ల వరకూ వున్న అప్పుల సంగతేవిటి? వీటిని తీర్చుకోవాల్సినఅవసరం అందరిమీదా వుంది. అది ఒక పాయింటు...”

‘‘ఆరోగ్యభాగ్యం’ గుంపు ఊపిర్లు బిగబట్టారు.

“చోద్యం - పూటకో పథకం రాష్ట్రం మీదకు వదిలిపారేస్తున్నాం గదా! మరి ఈ జనాభా అంతా పుటుకూ పుటుకూమని గుటుక్కుమంటుంటే వాటినేం చేసుకోవాలి? ఎవడికి - ఎవడు - వీటిని అమలు చేయాలి? జనం కావాలి గదా! ఇంకా... అబ్బో... ఈ ఎయిడ్స్ బారి నుండి వాళ్ళను కాపాడవలసింది మీరే! ఇప్పట్నుంచి మీరందరూ ‘ఎయిడ్స్’ గురించి బాగా ప్రచారం చేయాలె - రకరకాల పాటలు పాడండి! పల్లెపల్లెనూ కదిలించండి - సెమినార్లు పెట్టండి - విపరీతంగా ‘ఎయిడ్స్’ తగిలితే ఎట్లా ఖతం అయిపోతారో చెప్పండి. దీనికి ముందస్తుగా బ్రిటన్ మనకు ఎయిడ్ అందిస్తుంది. అమెరికా మందు బిళ్ళలు పంపుతుంది. అందరిచేతా మింగించండి! సూదులు పొడవండి! సర్వేలు చేయండి! బడి పిల్లల చేత ప్రచారం... టీకాలు గుచ్చండి... ఇది నిరంతర కార్యక్రమం....

“అసలు ఎయిడ్స్ రాకుండా చూసుకుంటే పోలా...

“అదే... అదే... ‘కల్లు తాగినవాడికల్లా, కండోమ్!” ఎట్లా వుంది. పథకం బావుంది గదా... విరివిగా నిరోధ్‌లు సప్లయ్ చేయండి! ఉచితంగా అందజేయండి. ప్రతి ఇంట్లోనూ స్టాకు పాయింటు పెట్టి వాడకం విధానం బాగా వంటపట్టించండి! అవిగానీ వాడకుంటే ఖైదులో నూకే ప్రమాదం వుందని హెచ్చరించండి. హన్నా....! మనకన్నా వేగంగా ఇది ముందుకు పోతూ అభివృద్ధి చెందితే మన పని ఖాళీ! వేల కోట్ల రూపాయలు అప్పు చేసైనా సరే మనం దీన్ని రూపుమాపాలె! రాత్రీ పగలూ భేదం లేకుండా - ముసలీ - ముతకా, పిల్లా పీచూ అందరికీ నిత్యం నిరోధ్‌లు... ఎయిడ్స్ పాటలు... సర్వేలు.... టీకాలు...

డాక్టర్లందరూ హాహాకారాలు చేశారు!

* * *

‘ఆహార సౌభాగ్యం’ పథకం బహురమ్యమైనది... వింతైనదీను! మీకు విడ్డూరమనిపించినా - నిజంగాని తెలిస్తే మీరు నివ్వెరపోతారు! ‘అందరికీ ఆహారపథకం’ అమలు చేసి పారెయ్యాలి! కరువును తరిమి కొట్టాలె! అందరికీ ఆహారం అందించాలె!” - మంత్రిగారు.

“ఇంటింటికీ ఆహారం అందిస్తే సరిపాయె! సరిపోకపోతే మంచిరకాల విత్తనాలు... ప్రాజెక్టులు... నీటిపారుదల... పంటలు... సబ్సిడీలు.... ఉచిత ఎరువులు....!” కుర్ర డాక్టరును మంత్రిగారు ఉరిమి చూశారు.

“ఆ సాంప్రదాయక పద్ధతులూ... సంసార పక్షాలూ అసలు పనికిరావు. అసలు పాయింటేమిటంటే రోజు రోజుకీ జనాభా విపరీతంగా పెరిగిపోతోంది. ముందు మనం దాన్ని అరికట్టాలె! ఉన్న ధాన్యానికీ... ఆహార పదార్థాలకీ సరిపడా జనం వుండేటట్లు సరి జేసుకోవాలని మెకెన్సీ వారి సూచన! అందుకని మీరు కొన్ని లక్ష్యాలను... టార్గెట్స్... ప్రణాళికలను సిద్ధం చేసుకుని ముందుకు కదలాలె!”

డాక్టర్లందరూ కొయ్యబారిపోయారు!

“ఎవర్నీ వదిలేదిలేదు. ఆపరేషను లేనివాడు ఈ రాష్ట్రంలో ‘స్వర్ణాంధ్ర’ను సాధించడంలో అనర్హుడు - విపరీతంగా క్యాంపులు పెట్టండి - పళ్ళాలూ.. గ్లాసులూ.. గాసుబండలూ ఇస్తామని ఆపరేషన్లకు తగులుకోండి! మీ లక్ష్యాలను పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలవాలె! ప్రోత్సాహకాలు దండిగా వుంటాయి. లేకపోతే దండన భారీగా వుంటుంది! ‘ఆపరేషను చేసుకుంటేనే రేషను’ అని ప్రచారం చేయండి! అసలు ప్రజల ఆహార సమస్యను మనం నిర్లక్ష్యం చేయగూడదు. ఆహార భద్రత కల్పించాల్సిన బాధ్యత మనది! ఆహార నిల్వలకు తగినంత జనాభా వుండే ఏర్పాట్లు.. ప్రణాళికలు చేయండి! పాటలు పాడండి... టెంట్లు వేయండి! బడ్జెటు కావాలంటే విదేశాలు మనకు రుణాలందివ్వడానికి రెడీగానే వున్నాయి”

అప్పటికే డాక్టర్లు తేరుకుని కత్తీ-కత్తెర్లు సర్దుకున్నారు!

* * *

“ఒరే మన జనాలకు రావడానికి ‘ఎయిడ్స్’ తప్ప మరో రోగమే లేనట్లుంది. అంటే మనందరికీ కచ్చితంగా ఎయిడ్స్ వచ్చేస్తుందన్న మాట! వస్తేగిస్తే అది ఎందుకు... ఎట్లా ఎవడికి వస్తందో.... ఎవడికీ పట్టడం లేదు... మరి జలుబూ... జొరాలు... వాంతులు... విరేచనాలు.. విషజ్వరాలు.. వీటి సంగతెవడు చూసుకుంటాడు. వాటి దెబ్బకు ఎవడూ ‘టపా’ కట్టడనా వీళ్ళ ఉద్దేశం? మరి ఇన్ని రకాల రోగాలు... రోగుల సంగతేంటిటా?” యాద్గిరి నోరెళ్ళబెట్టాడు.

“అదిసరే! డాక్టర్లందరికీ పిల్లగాండ్లు పుట్టకుండా ఆపరేషన్లు చేసి పారేయడమేనా పని! అయితే మరింక వాళ్ళు మరే రకమైన వైద్యం చేయగూడదు కాబోలు! అంటే ఇంగ డాక్టర్లందరికీ నెలలు నెలలు ఆపరేషన్ల పనే! ఓరి నాయనో - ఇదెక్కడి ‘సౌభాగ్యం’ రా దేవుడో!” జక్కులోడు తలపట్టుకున్నాడు’

“అంతే! ఇదంతా ప్రపంచ బ్యాంకు గారి సూత్రం! ఇటు ఎయిడ్స్... అటు కు.ని.!” మల్లేశు తాపీగా అన్నాడు. ★

సెలెక్టర్ల పలాయనవాదం

ఎం.కె. రాంప్రసాద్

క్రికెట్ సంస్కరణల్లో భాగంగా ఆస్ట్రేలియా వ్యూహాలను కాపీ చేస్తున్న భారత్ సెలెక్టర్లు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో మాత్రం వెనకంజవేస్తున్నారు. ఒక్క టోర్నమెంట్‌లో సరిగా బ్యాటింగ్ చేయలేక తమ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్ళడంలో విఫలమయ్యాడనే సాకుతో ఆస్ట్రేలియా సెలెక్టర్లు ప్రపంచ కప్ సాధించి పెట్టాడనే విషయాన్ని కూడా పక్కకుపెట్టి కెప్టెన్ స్టీవ్‌వాను తప్పించారు. అతనిని కెప్టెన్సీ పదవి నుండి తప్పించడంతో పాటు అసలు జట్టులోనే స్థానం కల్పించలేదు. వారసుని ఎంపిక చేయడంలో కూడా వారు ఇదే ధైర్యాన్ని ప్రదర్శించారు. సీనియర్లైన షేన్‌వార్నే, గిల్‌క్రిస్ట్‌లను విస్మరించి రికీ పాంటింగ్‌కు కెప్టెన్‌గా పట్టం కట్టారు. వచ్చే ఏడు జరగనున్న ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని వారు ఈ ప్రయోగాలు చేస్తున్నారు. ముందే చెప్పుకున్నట్లు ఆసీస్ విధానాలను అనుసరించే మన సెలెక్టర్లు వారి సాహసాలను మాత్రం మరచిపోతున్నారు. కెప్టెన్‌ను ఎంపిక చేయడం, జింబాబ్వేతో ఈనెల 21న ప్రారంభమయ్యే మొదటి టెస్టుకు జట్టును నిర్ణయించడంలో వారు వెనక్కు మళ్ళే విధానాన్నే అవలంబించారు. పూర్తిగా రాజీ ధోరణి ప్రదర్శించారు. రెండు టెస్టులు జరగనుండగా ఒక టెస్టుకు మాత్రమే జట్టును ప్రకటించడం వారి ఆలోచనా ధోరణికి అద్దం పడుతోంది. కనీసం రెండు టెస్టులకు జట్టును ఎంపిక చేసే సాహసం కూడా వారికి లేదు. సమస్య ఎంత జటిలమైనదైనా రాజీ పడి ఏవో తాత్కాలిక పైపూత చర్యలు తీసుకోవడమే తప్ప దీర్ఘకాల చర్యలు తీసుకునే తెంపు వారికి లేదని వెల్లడవుతోంది.



'గంగూలీ'కి అగ్ని పరీక్ష

ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో వికెట్‌కీపింగ్ అత్యంత పేలవంగా చేసిన దీప్‌దాస్‌గుప్తాను మళ్ళీ ఎంపిక చేయడం అర్థం కాని విషయం. సెలెక్షన్ కమిటి ఛైర్మన్ చందూ బోర్డే ఇందుకు చెప్పిన కారణం ఓపెనర్‌గా దాస్‌గుప్తా రాణించడమేనట. ఓపెనర్‌ను అత్యవసరంగా ఎంపిక చేయాల్సి వస్తే విజయవాడలో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో బ్రహ్మాండంగా ఆడి డబుల్ సెంచరీ చేసిన గౌతమ్ గంభీర్ ఉన్నాడు కదా. అతనికి ఎంతో ఉజ్వలమైన భవిష్యత్ ఉంది, ఇప్పుడే ఏమంత తొందర అని బోర్డే వ్యాఖ్యానించారు. ఓపెనర్‌గా దాస్‌గుప్తా రాణించిన మాట నిజమే. అయితే వికెట్‌కీపింగ్‌లో దారుణంగా విఫలమైన విషయం బహిరంగ రహస్యం. జింబాబ్వే ప్రధాన బ్యాట్స్‌మన్ ఆండీ ఫ్లవర్ విజయవాడ మ్యాచ్‌లో గుబాళించిన తీరు గమనిస్తే అతనిని కట్టడి చేయడం భారత్ బౌలర్లకు ఇబ్బందే. వికెట్ కీపింగ్ ప్రాముఖ్యాన్ని సెలెక్టర్లు విస్మరించారని పిస్తోంది. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టుల్లో తేలికైన క్యాచ్‌లను సైతం వదిలేయడం, అనేక స్టంపింగ్ ఛాన్స్‌లను జారవిడవడం ఎవరూ మరిచిపోయి ఉండరు.

వచ్చిన అవకాశం నిలుపుకుంటా : సంజయ్ బంగర్

నాకు అవకాశం ఎప్పుడు? గౌతమ్‌గంభీర్



లాస్ట్ ఛాన్స్ : దీప్‌దాస్‌గుప్తా

సెలెక్టర్లు ఒక్క బ్యాటింగ్‌పైనే దృష్టి కేంద్రీకరించడం సమంజసమా? ఫీల్డింగ్ విషయాన్ని వారు పూర్తిగా విస్మరిస్తారు. అగార్కర్‌కు జట్టులో స్థానం లభించకపోవడం ఒక్కటే గమనార్హమైన విషయం. అయితే లోగడ చాలా సార్లు జరిగినట్లుగా రెండవ టెస్టులో అతడు తిరిగి జట్టులోకి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఇక దక్షిణాఫ్రికాలో విఫలమైన జహీర్‌ఖాన్, ఆశిష్ నెహ్రాలకు జట్టులో స్థానం కల్పించడం అర్థం చేసుకోదగిందే. రంజీ ట్రోఫీ సెమీస్‌లో జహీర్‌ఖాన్ రాణించడంతో అతనిని జట్టులోకి తీసుకోకతప్పింది కాదు. వరల్డ్‌కప్‌కు కూడా జహీర్ జట్టులో ఉండటం అవసరమే. కొత్తగా బౌలర్లనెవ్వరినీ తీసుకోలేదు. మురళీ కార్తిక్ పేరును పరిశీలించినట్లు బోర్డే తెలియజేశారు. దీంతో బౌలింగ్‌పై మన ఆశలన్నీ హర్భజన్, కుంబ్లే, శ్రీనాథ్, జహీర్‌పైనే ఉన్నాయి. టెండూల్కర్, గంగూలీ అవసరమైతే బౌలింగ్‌కు ఉపయోగ పడతారని సెలెక్టర్ల ఆలోచనగా కనిపిస్తోంది. చెన్నయ్‌లో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో రాణించిన సంజయ్ బంగర్‌కు స్థానం కల్పించడం సమంజసమే. అతడు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌కు కూడా ఉపయోగపడతాడు. సంజయ్ బంగర్ ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో తొలి బంతికే వికెట్ తీసుకున్నాడు. ఆ టెస్టులో పొదుపుగా కూడా బౌలింగ్ చేశాడు. అయితే భారత క్రీడాకారులకు సాధారణంగా ఎదురయ్యే ఫిట్‌నెస్ సమస్య అతనికి ఆదిలోనే ఎదురైంది. దీంతో అతని కెరీర్‌కు బ్రేక్ ఏర్పడింది. వన్డేల్లో కూడా తొలి బంతికే వికెట్ తీసుకున్నాడు. అయితే తరువాత అంతగా రాణించలేదు. శివసుందర్‌దాస్‌కు ఓపెనింగ్ భాగస్వామిని ఎంపిక చేయడం సెలెక్టర్లకు సమస్యగా పరిణమించింది. అందుకే దీప్‌దాస్ గుప్తాను తీసుకున్నట్లు ప్రకటించారు. ఏమైనా వచ్చే ఏడు జరగనున్న ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టు ఎంపిక జరగలేదన్నది నిర్వివాదాంశం. దీనిని సెలెక్టర్లు ఇప్పటికైనా పరిశీలించాలి. ★

తప్పెవరిది?

బింగి సత్యనారాయణ

సూరీడు తన పన్నెండు గంటల డ్యూటీ దిగి పడమటి కొండల చాటుకెళ్ళాడు. కూలీపనులకెళ్ళిన ఆడాళ్ళు గుంపులుగుంపులుగా మాట్లాడుకుంటూ తమ తమ ఇళ్లకు తిరుగుముఖం పట్టారు. ఆ గుంపులోంచి తులసమ్మ గబగబా నడుచుకుంటూ తన గుడిసెవైపు నడిచింది. తన ఏడేళ్ల కొడుకు ఎల్లయ్య గడపమీద చెంపలకు చేతులు పెట్టుకొని ఎదురు చూస్తున్నాడు అమాయకంగా తల్లికోసం. ఎదురుగా వస్తున్న తల్లిని చూడగానే అప్పటిదాకా దిగాలుగా వున్న వాడి మొహం వెలిగింది. నవ్వుతూ చప్పున లేచి పరిగెత్తి తులసమ్మని చుట్టేశాడు. తులసమ్మ కొడుకుని చూసి చిరునవ్వు నవ్వి ఓ ముద్దు ఇచ్చి, తలని చేతివేళ్ళతో నిమిరి, భుజం మీద చెయ్యివేసి గుడిసెలోనికి నడిచింది. చేతిలో వున్న కొడవలిని అటక మీదపెట్టి, గుడిసె మధ్యలో తాటిగుంజకు తగిలించి వున్న దీపాన్ని వెలిగించి, ఆ గుంజకు వీపు ఆనించి చేరగిలపడి భారంగా నిట్టూర్చింది తులసమ్మ. ప్రతిరోజూ కోతకో, కలుపు తీతకో, వరి నాటుకో వెళ్ళి సాయంత్రం రావటం తులసమ్మ నిత్యకృత్యం. చేతనైనంత కూలీపని చేసి కుటుంబాన్ని జరుపుతూ వస్తోంది. ఉన్న ఆ చిన్న గుడిసె, ఇద్దరు కొడుకులు, కష్టపడి బతకమని చెప్పే రెండు చేతులే ఆమెకున్నాస్తులు. మెల్లగా నడుచుకుంటూ ఎల్లయ్య వచ్చి, కూర్చున్న తల్లి ఒడిలో తలపెట్టి, కాళ్ళు దగ్గరగా మడుచుకొని

"అమ్మా... అమ్మా..." అన్నాడు గోముగా తల ఎత్తి తల్లివైపు చూస్తూ ఎల్లయ్య. "ఏందిరా.." అంది తలమీద చెయ్యివేసి ప్రేమగా తులసమ్మ.

"అమ్మా! మన పక్కింటి మల్లిగాడి లెక్క నేనుగూడ ఈస్కూలుకు ఎలతానే! నన్ను తోలియవే!" అన్నాడు కాస్త భయంగా.

ఏమీ చెప్పలేని పరిస్థితి తనది. దినంగడిస్తే యుగం గడిచిందిలా వున్న తన స్థితిని తలచుకొని ఎలా చెప్పాలో తెలియక మౌనంగా ఉండిపోయింది.

"చెప్పవేందమ్మా!" అన్నాడు శూన్యంలోకి చూస్తున్న తల్లి చెయ్యి వూపి ఎల్లయ్య "సరే లేరా! రేపుజూస్తాన్‌లే!"

ఇద్దరూ కాసేపు మౌనంగా ఉండిపోయారు. మళ్ళీ ఎల్లయ్య, "అమ్మా! నాయన ఎట్లుంటడే! సిన్మాలల్ల హీరో లెక్కుంటడా?'' ఎన్నో రోజుల నుండి అడగాలనుకున్నది అడిగాడు చనువుగా. తులసమ్మ నుండి సమాధానం రాలేదు. కళ్లల్లో సన్నటి నీటిపొరలు కమ్ముకున్నాయి. చీకటిలో కనబడలేదు ఎల్లయ్యకు. ఆమె చెక్కిళ్ళ మీద నుండి జారుతున్న కన్నీటి చుక్కలు ఎల్లయ్య చెయ్యిమీద వేడిగా పడ్డాయి. అప్పుడర్థమయ్యింది తల్లి ఏడుస్తోందని... చప్పున లేచి తల్లి కళ్ళలోకి చూశాడు తను కూడా ఏడుపు మొహం బెట్టి.

"అమ్మా! ఏడ్వకే!" ఓదారుస్తూ కన్నీళ్ళు తుడిచాడు. తులసమ్మకు తన బావ సత్తయ్య అంటే ప్రాణం. అతని గురించి ఎవరు ఆమె ముందు మాట్లాడినా దుఃఖం కట్టలు తెంచుకుంటుంది. ఆమె ఆలోచనలు ఏడేళ్ళు గతంలోనికెళ్ళాయి.

* * *

తులసమ్మ, సత్తయ్యది మేనరిక సంబంధం. ఒకరినొకరు ఇష్టపడి పెళ్ళి చేసుకున్నారు. అనురాగం, ఆప్యాయతలు కలబోసిన కాపురం వారిది. తులసమ్మకు కాస్త వొళ్ళు నలతగా వున్నా తల్లడిల్లి నానా హైరానా పడే వాడు సత్తయ్య. కూలీ పనిలో చేదోడు వాదోడుగా ఉండేది తులసమ్మ. ఇంట్లో వున్నప్పుడు పత్తి ఏరటమో, బుట్టలల్లటమో చేసేది. వాకిట్లో తన బావ కోసం ఎదురు చూస్తూ ఉంది. పని ముగించుకొని వచ్చాడు సత్తయ్య.

"ఏంది బావా! ఇయాల గింతసేపయ్యింది" అంది చేతిలో ఉన్న పారనందుకుంటూ.

"పొలాలన్నిటికి కాల్వలు జేసి, నీళ్ళు బెట్టెసరికి గింసేపయ్యింది" అన్నాడు ఆరుబయటనున్న నులకమంచంలో కూర్చుని తుండు గుడ్డతో మొహం తుడుచుకుంటూ.

"ఏం కూర జేసినవే!"

"నీకిష్టమని చాపలకూర జేసిన!"

"మనపోరడు తిన్నాడా!"

"ఆడుతిని ఎప్పుడో పండుకుండు!"

భోజనాలు ముగిశాయి.

పెద్దగా ఉన్న దీపాన్ని కాసింత తగ్గించి పడుకున్న సత్తయ్య పక్కన చేరింది తులసమ్మ. భార్యవైపు తిరిగి.

"తులసీ! నువ్వు బరువు పనులు జేయకూడదే!" అన్నాడు. భార్య కడుపు మీద చెయ్యి వేసి కాస్త మందలింపుగా.

"సర్లే", అంది బుంగమూతిపెట్టుకొని

"మన పోరల్ని పెద్ద పెద్ద సదువులు సదివించాలని వుందే!" అన్నాడు పడుకున్న కొడుకు చంద్రయ్య వంక చూసి

"ఎట్లా సదివిస్తవయ్యా! మనం జేసేది కూలీపనాయె! పెద్ద కొలువు కాదుగా!" అంది తులసమ్మ కాస్త నిరాశగా.

"నేను బతికుండగా నీకేం పికరే! రాత్రి, పగలు కష్టపడన్నా పిల్లల్ని పెద్దోల్ని జేస్తా! గవర్నమెంటోల్లు ఉట్టిగనే పుస్తకాలు, బట్టలు, బియ్యం ఇచ్చి సదువు చెప్తున్నరంట! మన రమేశ్‌సార్ జెప్పిండు! మన చంద్రిగాడిక్కూడ గవి వస్తయంట" అన్నాడు సత్తయ్య.

"గీసారి నాకు పుట్టినోళ్లకి ఏ పేరు బెడదాం! పిల్లగాడు పుడితే ఏ పేరు బెడదాం, పిల్లపుడితే ఏ పేరు బెడదాం!" అంది తన చూపుడు వేలుకి భర్త చాతి వెంట్రుకలు చుడుతూ.

"పిల్లపుడితే మాయమ్మపేరు, పిల్లగాడు పుడితే మా నాయన పేరు ఎల్లయ్య బెడదామని వుందే"!

"సర్లే! నీ ఇష్టమే నా ఇష్టం. నువ్వు ఏదంటే నేను గదే అంటా!"

"నువ్వు నా పెండ్లాం గావటం నా అదృష్టమే! మళ్ళొచ్చె జన్మల గూడ నువ్వు నా పెండ్లాం గావాలే!"

"నీది గాదు బావ అదృష్టం. మంచి మనసున్న నిన్ను పెళ్ళిజేసుకోవటం నిజంగా నా అదృష్టం!"

సత్తయ్య భార్య కళ్లలోకి ప్రేమగా చూశాడు.

సిగ్గుతో ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి. దీపం వెలుతురుకు మరింత కాంతివంతమయ్యాయి. వీళ్ళ సంతోషానికి అడ్డుగా వున్న దీపాన్ని గాలిదేవుడు తనపనిగా మింగేశాడు. తెల్లవారింది.

సత్తయ్య తుండుగుడ్డ భుజం మీద వేసుకొని కర్ర చేత్తో పట్టుకొని "తులసీ! నేను పటేల్ బాయికాడికి పోతున్నా" లోపల్నించి ఇవతలికి వచ్చింది కొంగు బొడ్లోదోపుకుంటూ

"సరే మంచిది"! అంది.

భార్యవైపు ప్రేమగా చూసి ఓ చిర్నవ్వు నవ్వి "సద్ది పొలంకాడికే తీసుకురా!" అంటూ చకచక నడుస్తూ వెళ్ళిపోతున్న భర్తను కనుచూపుకు అందనంత దూరం వెళ్ళడం చూసి లోనికి వెళ్ళి తన పనిలో నిమగ్నమయ్యింది. అరగంటయ్యింది. ఊపిరి బిగబట్టుకొని పరిగెత్తుకుంటూ వచ్చి తులసమ్మ గుడిసెముందు నిలిచాడు వెంకయ్య వొళ్ళంత చెమటలతో. వొగరుస్తూ



"తులసమ్మా" అని కేకవేశాడు.

ఎసట్లో బియ్యంవేస్తున్న తులసమ్మ ఆ కేకకు ఉలిక్కిపడి చేతిలోని బియ్యం కుండ జారవిడిచింది. గాబరాగా చప్పున లేచి తలుపు దగ్గరకొచ్చి నిల్చుని.

"ఏందన్నా?" అడిగింది కంగారుగా

"అ...ది...అ.ది... అది..." అని ఏడుస్తున్నాడు వెంకయ్య.

"ఏమైందన్నా? జల్దిజెప్పన్నా! నాకు భయంగా ఉంది" అందిగుండె చేత్తో పట్టుకున్నట్టుగా.

"సత్తయ్య... సత్తయ్య.... కరంటు మోటార్ ఛాల్‌జెయబోతే షాక్ కొట్టి సచ్చిబోయిండమ్మ..." అనిబావురుమన్నాడు వెంకయ్య.

బిత్తరపోయి దిక్కులు చూసి కెవ్వుమని అరిచి తలుపు పక్కన కుప్పకూలి పిచ్చి చూపులు చూస్తోంది. తల్లి అరుపుకు పడుకొని వున్న కొడుకు చంద్రయ్య లేచి తులసమ్మ దగ్గరకొచ్చి నిల్చున్నాడు. కొడుకుని చూసి హత్తుకొని

"మీ నాయన సచ్చిబోయిండంటరా! ఇంక మీ నాయన కండ్ల బడడురా! అందనంత దూరం యెల్ళి బోయిండురా!" అని గట్టిగా ఏడ్చింది. చంద్రయ్య వెక్కివెక్కి ఏడ్వటం మొదలుపెట్టాడు. కొడుకుని తీసుకొని గబగబా భర్త చనిపోయిన బావివైపు తల కొట్టుకుంటూ మొత్తుకుంటూ వెళ్ళింది. దహన సంస్కారాలు జరిగాయి. భర్తలేని ఇల్లు బావురుమంది. అతను లేడనే భావన తులసమ్మ హృదయాన్ని కలచివేస్తోంది. గుండెలో భారం తగ్గేదాకా ఒంటరిగా శోకమూర్తిలా రోదిస్తోంది. భర్త ఆఖరి చిరునవ్వు, సంభాషణ, పదేపదే గుర్తుకొస్తున్నాయి. కొన్ని రోజుల వరకు అతని జ్ఞాపకాలు వెంటాడుతూనే వున్నాయి. భర్త పోవడం వల్ల తన ఒక్క రెక్కలపై కుటుంబాన్ని లాక్కురావటం తులసమ్మ వంతయ్యింది. చంద్రయ్య బడిమాని తండ్రి పని చేసిన పటేలు దగ్గరే పనికి కుదిరాడు ఏడాది గుత్త జీతానికి. రమేశ్ మాష్టార్ చెప్పే రాత్రి బడిలో చదువు నేర్చుకోవటం మొదలు పెట్టాడు. ఎన్నికష్టాల్లో వున్నా, ఏ ఒక్కరి ముందు తులసమ్మ చేయి చాపలేదు.

* * *

ఉరుము శబ్దంతో గతంలోంచి వాస్తవంలోనికి వచ్చాయి తులసమ్మ ఆలోచనలు. జోరుగా వర్షం కురుస్తోంది. తలుపు దగ్గరకొచ్చి నిల్చుని మసక వెలుతురులో పరికించి చూస్తోంది. కొడుకు చంద్రయ్య కోసం పరిగెత్తుకుంటూ తడిసివచ్చాడు. పదమూడు ఏళ్ళ చంద్రయ్య ఇంట్లోకి రాగానే గుడ్డ అందుకొని తల తుడవటం ఆరంభించింది.

"ఇయాళ గింతసేపయ్యింది బిడ్డా!"

"పటేలూ వానవచ్చేటట్టుంది. ఎండబెట్టిన వడ్లు బస్తాలకెత్తించమన్నాడూ, గందుకే గింతసేపయ్యింది" అన్నాడు తడిసిన చొక్కా విడుస్తూ. పొడి బట్టలు మార్చుకొని నిప్పుల పొయ్యి రాజేసి ఆ వేడి దగ్గర కూర్చున్నాడు చంద్రయ్య.

"ఒరేయ్! చంద్రయ్యా! తమ్ముడు ఇస్కూళ్ళ చేరతడంట!" అంది కొడుకుతో.

"సరే! చేరిపిద్దాంలే!"

మంచినీళ్ల కొళాయి దగ్గర ఆవాడ జనం గుమిగూడి ఉన్నారు.

తులసమ్మ బిందె తీసుకొని వస్తుంటే, సైకిల్ మీద రమేశ్ మాష్టార్ ఎదురవడంతో

"నమస్తే రమేషన్న! మిమ్మల్ని కలుద్దామనుకున్నా! మీరే కళ్లబడ్డరూ. మా సిన్నోడ్ని ఇస్కూళ్ల చేరిపిద్దామనుకుంటున్నా, ఎట్లా జేరిపించాలో నాకు తెల్వదు. దయుంచి ఆడ్ని మీరే జేరిపించాలి" అంది తులసమ్మ.

"దానిదేముందమ్మా! రేపొద్దున్న వాడిని వెంటబెట్టుకొని స్కూలుకి తీసుకురా!" అంటూ సైకిల్ ఎక్కి వెళ్లిబోయాడు.

వీళ్లద్దరిని కొంచెం దూరంగా వున్న కొళాయి దగ్గర నీళ్లు పడుతున్న పద్మ గమనిస్తూనే ఉంది.

"చూసింద్రా! గటు. దాని ఇక ఇకలు, పకపకలు ఏమోనమ్మా!

మనకు తెల్వదు గనుమంటి చాతలు. తులసమ్మ మొగుడు చావక ముందునుంచి, ఆ సార్ వీళ్ల ఇంటికొచ్చేటోడు. ఏడ కండ్లబడిన మాట్లాడుకోవటం, నవ్వుకోవటం, ఏమి కథ ఉందో ఏమో!" అంది ఎదురుగా కొళాయి దగ్గర నించున్న స్త్రీలతో చెప్పి బుగ్గలు నొక్కుకుంటూ. పద్మ ఎదురుగా విన్నవారు. మిన్నకుండిపోయారు. రమేశ్, తులసమ్మ మాట్లాడుకున్న మాటలు వీళ్ళకి వినబడకున్నా పద్మ మాటలు నిజమే అన్నట్లు తల వూపారు. పద్మ తులసమ్మ ఎదురింట్లో ఉంటుంది. చిన్న విషయాన్ని కూడా పెద్దగా చేస్తుంది. తన చెవిన పడిన పరాయి వాళ్ల మాట డప్పు లేకుండానే చాటింపు వేయిస్తుంది. పద్మ పరమ గయ్యాళి కావటంతో ఆ వాడలో ఎవరూ ఎదురు చెప్పలేరు. రామాయణంలో మందరలాంటి ఈమెకు చాలామంది దూరంగా ఉంటారు.

కొళాయి పక్కనే గోలీకాయలాడుతున్న ఎల్లయ్య.

తన తల్లి గురించన్న పద్మ మాటలు విని గుడిసెకెళ్లి చిన్నబోయి మౌనంగా కూర్చున్నాడు. బయట నుండి వచ్చిన తులసమ్మ తెచ్చిన నీళ్ల బిందె కింద పెట్టి ఎల్లయ్య దగ్గరకొచ్చి

"బువ్వ పెడతరారా! రమేశ్ సారూ రేపొద్దున ఇస్కూలికి తీసుకురమ్మండు.

ఉలుకు పలుకు లేదు. వాడి చూపులు బయటివైపు చూస్తున్నాయి.

"నిన్నేరా! నీకు బువ్వపెట్టి కూలీపనికి పోవాలి" అంటూ అన్నం కంచంతో ఎల్లయ్య దగ్గరకొచ్చి కూర్చుంది.

"నేను ముద్దకలిపి పెడతా తిను"! అంది ఎల్లయ్య ఏదో పోగొట్టుకున్న వాడిలా కూర్చున్నాడు.

"ఏమైందిరా! గట్లున్నవు. ఎవడేమైనా అన్నాడా! చెప్పు నా తండ్రివి కదూ" కంచంలో వున్న అన్నాన్ని కలుపుతూ అంది తులసమ్మ.

"చెప్పవేందిరా! ఇందాకట్నుంచి సప్పుడు జేస్తలేవు! పేయిబాగ లేదా!" అని కొడుకు వళ్లు చూసింది.

"గదేం కాదు!" మెల్లగా ముక్తసరిగా అన్నాడు ఎల్లయ్య.

"మరి ఏమైందిరా! గట్లున్నవ్!"

"నీ గురించి నల్లకాడ పద్మ అత్త.....

"ఆ! పద్మ అత్తా!"

"నీ గురించి పద్మ అత్త!... చెడ్డగా మాట్లాడింది!" అన్నాడు కళ్లలో కన్నీళ్ళు తెచ్చుకొని.

"ఏం మాట్లాడిందిరా!" అంది కాస్త అయోమయంగా

"నువ్వు... సారూ... నీ గురించి... సారూ గురించి"... ఏడుస్తున్నాడు పూర్తిగా చెప్పలేక.

కొడుకు చెప్పదలచుకున్నది తులసమ్మకి అర్ధమయింది. కళ్ల నుండి నీళ్లు జలజలరాలాయి. ఒక ఆడది, ఒక మగాడితో మాట్లాడితే, అదీ తప్పుగా అర్ధం చేసుకోవటమేనా? అందులోనూ భర్తలేని ఆడది మాట్లాడితే ఇంకా తప్పా? ఆలోచనల నుండి తేరుకొని కొంగుతో కళ్లు తుడుచుకుంది. -

"ఆళ్లు పిచ్చోళ్ళు! ఎట్ల తోస్తే గట్ల మాట్లాడతరు. గవన్ని మనం పట్టించుకోవద్దు బిడ్డా!" అని కొడుకు నోట్లో కలిపి అన్నం ముద్ద పెట్టింది.

* * *

రాత్రి 10 గంటలు. తలుపు చప్పుడయ్యింది. ఉలిక్కి పడింది తులసమ్మ. ఎవరూ ఈ సమయంలో అని గొణుక్కొని తిరిగి మరో వైపు పడుకుంది. మరోసారి గట్టిగా తలుపు చప్పుడయ్యింది.

"ఎవరు?"అని గద్దించింది.

అవతలి వైపు నుండి శబ్దం రాలేదు. కొంపదీసి దొంగలైతే కాదు గదా! ఆ! అయినా నా ఇంట్లో ఏముందని! తనకు తానే సర్దిచెప్పుకుని మెల్లగా లేచి వెళ్ళి తలుపు గడియ తీసి, సగం తలుపు తెరచి అవతలి వైపు వున్న వ్యక్తిని చూసింది. ఆరున్నరడుగుల భారీ కాయం, బుర్రమీసాలు, నిప్పులు కక్కే కళ్ళు, తన కొడుకు పని చేసే పటేలని నిర్ధారించుకొంది వీధి లైట్ వెలుతురులో.

"మీరా పటేలా!" అంది కాస్త భయంగా.

"నేను నీతో జరసేపు మాట్లాడాలే! లోపలికి రానిస్తావా! ఈడ్నే నిలబెట్టి మాట్లాడతావా!" అన్నాడు కాస్త తూలుతూ.

తులసమ్మ కాసేపు సంశయంగా ఆలోచించి "గింత రాత్రియాలా! ఏం మాట్లాడతాం! రేపొద్దుగాల మీ ఇంటికొస్త పటేలా!"

"అది గాదే మీ చంద్రిగాడు కొన్ని పైసల్ గావాలే పటేలా అన్నడు. గిట్ల పోతుంటే ఆడు పొద్దుగాలన్నది యాదికొచ్చింది. ఆడడిగిన పైసల్ ఇవ్వనీకీ వచ్చినా! అయినా ఏమంత రాత్రయిందే"

పొద్దున్న కొడుకుకు పటేలును డబ్బులడగమన్న విషయం జ్ఞప్తికి వచ్చి తలుపు పూర్తిగా తెరచింది. లోనికొస్తుంటే అతని దగ్గర మండి మత్తు వాసన గుప్పుమంది. తులసమ్మ ముక్కుకు కొంగు అడ్డం పెట్టుకొని దూరంగా జరిగింది.

"పైసలు ఇస్తవా పటేలా! పండుకోవాలి."

"నే వచ్చింది గందుకే! కాని... కాని...

నీతో ముక్కమైన ఇషయం మాట్లాడాలే! నా మనసులో చాన రోజుల నుండి కోరికున్నది. నీ మీద మనసుపడ్డదే. నువు నాక్కావాలే!" తులసమ్మ మీద పిడుగుపడినట్లు అనిపించింది. ఏం మాట్లాడాలో తెలియని వైనం. కాళ్ల కింగభూమి పగిలి అందులో తాను పడి చనిపోతే బావుండనిపించింది. పటేలు మాటల వాలకం చూసి మతిపోయింది. గొప్ప సూత్రాలు మాట్లాడే మనిషి ఈయనేనా?

అంతకుముందు దాక వున్న మంచి అభిప్రాయం తుడుచిపెట్టుకుపోయింది. "ఏం మాట్లాడుతున్నావ్", అంది ఉక్రోషంగా ఎరుపెక్కిన కన్నులతో

"తాగి మాట్లాడుతుండనకుంటున్నవు. నిజంగా నిన్ను జూస్తే ఎవరికైనా కోరిక పుడ్తదే! నువ్వు గీలాంటి ఇండ్లలో కాక నాలాంటి గొప్పోల్ల ఇండ్లల్ల పుట్టవలసిన దానవే!" నీ అందం... చందం... చూస్తే ఆ మూడు తలకాయలోడికూడ దిమ్మ తిరిగిపోతది. పెళ్ళయిగిన్నాళ్ళయినా, పెళ్ళికాని దాని లెక్కలకండ్లబడ్తవే! లొల్లి బెట్టకుండ నా కోరిక తీర్చు. నీక్కావల్సినన్ని పైసలు ఇస్తా, రెండెకరాల పొలం రాసి ఇస్తా. మొగుడు కాని మొగుడు లెక్కలుంట" అంటూ పశువులా మీదికి

(మిగతా 23వ పేజీలో)

పుస్తకపరిచయం

సంపాదకీయ సందర్శనం

పాత్రికేయ మిత్రులు సి. హెచ్. వి. వి. సత్యనారాయణ 1997–2000 సంవత్సరాల మధ్య ఆంధ్రజ్యోతి దినపత్రికలో రాసిన సంపాదకీయాల నుంచి ఎంపిక చేసి ఈ సంకలనంగా తీసుకురావడం సంతోషదాయకం. తల్లి తన బిడ్డలను ఎంత ప్రేమగా చూసుకుంటుందో ప్రతి రచయితా తన రాతలను అంతే ప్రేమగా చూసుకుంటాడు. బిడ్డలు ఎప్పుడూ కళ్ళెదురుగా వుండాలని కోరుకునే తల్లిలాగే రచయితా రాసినవి ఒక చోట చేర్చి చూసుకోవాలనుకుంటాడు. ఆచరణలో ఈ రెండు కోర్కెలూ పాక్షికంగానే నెరవేరతాయి.

ఈ సంకలనంలో రాజకీయ సామాజిక ఆర్థిక సాహిత్య తదితర పరిణామాలన్నిటిపైనా రాసిన సంపాదకీయాలున్నాయి. ప్రతిదానిలో విషయ సేకరణకు రచయిత తీసుకున్న జాగ్రత్త కనిపిస్తుంది. అన్ని కోణాల నుంచి సమస్యను పరామర్శించాలనే శ్రద్ధ కనిపిస్తుంది.

సాధారణంగా సంపాదకీయాలు ఆయా సందర్భాలను బట్టి రాసినా అధ్యయనంతో కూడినవి తర్వాత కాలానికి కూడా ఉపయోగపడతాయి. ఈ సంకలనంలో అంతర్జాతీయ పరిణామాల గురించి, ఆర్థిక విధానాల గురించి, మతోన్మాద ప్రమాదం గురించి, సంతోష, విషాద గురించి, శాస్త్ర విజ్ఞాన విషయాల తను పని చేసే పత్రిక పరిధిలో అంతర్జాతీయంగా అమెరికా ఆధిపత్య నాటోను అంతర్జాతీయ గూండాల మత రాజకీయాన్ని గురించి ముంగిట మానవీయ విలువలు, కనుమరుగవడంపై ఆవేదన వ్యక్తం నమ్మకాలను ప్రశ్నిస్తారు. పేటెంట్ కాపాడుకోవాలనే చైతన్యం ప్రతి గురించి రాసిన దానిలో మాత్రం చిత్రించినట్లు కనిపించదు.

వెల : రూ. 40/-, ప్రతులకు : విశాలాంధ్ర, ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు, దిశపుస్తక కేంద్రం, గౌతమ్ మెడికల్స్, 29.12.12, వెంకటరత్నం వీధి,సూర్యారావుపేట, విజయవాడ-2

భారత్ విజయాలకంటే అందరూ అంగీకరించినదే తప్ప రాసినపుడు ఏవో వ్యత్యాసాలు ఇక్కడా వ్యక్తిగతంగానూ వ్యత్యాసాలుంటాయి. రోజూ ఏదో ఒక మొక్కుబడిగా రాసేవాళ్లు కొందరైతే

గురించి, స్వర్ణోత్సవ రాజ్యాంగ సమీక్ష సందర్భాలలో ప్రముఖ వ్యక్తుల గురించి రాసిన సందర్భాలున్నాయి. రాసినవ్వటికీ ఆయన ధోరణులను నిశితంగా ఖండిస్తారు. తండాగా అభివర్ణిస్తారు. అయోధ్య హెచ్చరిస్తారు. మార్కెట్‌మాయాజాలం సంక్షేమ విధానాలు చేస్తారు. ఆధునిక యుగంలో మూఢ విషవలయం నుంచి స్వావలంబనను సందర్భంలో కనిపిస్తుంది. చైనాను వాస్తవ పరిస్థితిని సమతుల్యతతో

చైనా ప్రగతి నిర్వివాదాంశమని ప్రశ్నార్థకం కాదు. ఇన్ని అంశాలపై అక్కడా వుండటంలో ఆశ్చర్యం లేదు. సంపాదకీయ రచనా శైలిలో తీవ్రమైన విషయం మీద రాయాలి గనక పాఠకుల బుర్రల్లోకి అత్యధిక విజ్ఞానం కూరాలనే తాపత్రయంతో రాసేవారు కొందరు. సాధ్యమైనంత తేలికగా రాసి అత్యధికులకు అర్థమయ్యేలా చెప్పాలని చూసే వారు కొందరైతే తమ భాషా ప్రకర్ష ప్రదర్శించడానికి సంపాదకీయం సరైన వేదిక అని తలపోసే వారు మరికొందరు. అలవోకగా అనుకున్నది డిక్టేట్ చేసే వారు, టైప్ చేసే వారు కొందరైతే 'ఫ్లడ్‌లైట్ల' ప్రత్యేక కాంతిలో, కర్ఫ్యూ వాతావరణంలో తప్ప రాయలేమని భీష్మించే వారు మరికొందరు. సంఖ్యా వివరాలు సుతరామూ గిట్టని వారు కొందరైతే ప్రతిదీ లెక్కల ద్వారా చెప్పగలమనే 'సాంఖ్యులు' మరి కొందరు. సంపాదకీయానికి, వార్తకు తేడా పాటించకుండా కాలం సైజు మారిస్తే చాలనుకునే వారు కొందరైతే ఉటంకింపులు, సూత్రీకరణలు, సామెతలతో నింపి సంతోషించే సాహితీ మూర్తులు కొందరు. సంపాదకీయ రచనలో వైవిధ్యం గురించి చెప్పాలంటే ఇంకా చాలా వుంటుంది. మొదట్లో సంపాదకీయానికి నిడివి నియతి వుండేది కాదు. కాని నేడు కాలంతోపాటు కాలమ్ కూడా నిర్దేశితమైపోయింది. ఏంరాసినా ఆ స్థలంలోనే రాయడం ప్రతి ఒక్కరికి అనివార్యంగా మారింది.

తనను కట్టడి చేసే నియమాల మధ్య ఒక వ్యాఖ్యాతను అంచనా కట్టాలన్నా, అర్థం చేసుకోవాలన్నా ఇలాటి అంశాలు దృష్టిలో పెట్టుకోవాలి. సమకాలీన చరిత్రకు వ్యాఖ్యానం చేస్తూనే ఆ పరిధిలో గతాన్ని అవలోకించి భవిష్యత్ సందర్శనం చేయించడంలోనే సంపాదకీయాల విశిష్టత ద్యోతకమవాలి. ఘటన కాలగర్భంలో కలసి పోయినా దానిపై వ్యాఖ్యానం చదివినపుడు నేటికీ అన్వయించే అంశాలేవో వున్నాయనిపించాలి. జర్నలిజం హడావుడి సాహిత్యం అయితే అందులో ఉన్నత స్థాయికి చెందిన సంపాదకీయ రచనలో సాహితీ విలువలు, భాషా పొందిక ఆకట్టుకునేలా వుండాలి. పాల్కురికి చెప్పిన అల్పాక్షరముల అనల్పార్థ రచన, చలం చెప్పిన ఎకానమీ ఆఫ్ వర్డ్స్ అండ్ థాట్స్ సంపాదకీయాలకు మరింత అవసరమవుతాయి. అదే మంచి సంపాదకీయానికి గీటురాయి అని పెద్దలంటారు.

సత్యనారాయణ వయసుతో, అనుభవంతో పోల్చినపుడు ఈ సంపాదకీయాలు అభినందనీయమైన రీతిలో వున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. విషయ వైవిధ్యం, రచనా శైలి, శీర్షికలు అన్నీ కూడా ఆయన శ్రమను, శ్రద్ధను, సాధనను తెలియజేస్తాయి. పేరు ప్రఖ్యాతులు గల తమసీనియర్లకు తీసిపోని ప్రతిభా సామర్థ్యాలు మన యువ జర్నలిస్టులకు వున్నాయని నమ్మకం కలుగుతుంది. స్వతహాగా సైన్సు విద్యార్థి కావడం, సాహిత్యాసక్తి వుండటం సంపాదకీయాల సమగ్రతను పెంచింది.

- తెలకపల్లి రవి

స్వీకారం

ఈ గ్రంథంలో 30 మంది స్వాతంత్ర్య సమరయోధులను, 32 మంది సాహిత్య వేత్తలను, అయిదుగురు ఆధ్యాత్మిక వేత్తలను, ఎనిమిది మంది ఇతర రంగాలకు చెందిన ప్రముఖులనూ, నటులను పరిచయం చేయటం జరిగింది. ఈ వ్యాసాలను నాలుగు దశాబ్దాలుగా వివిధ పత్రికలలో రాశారు. వాటిని 20వ శతాబ్దంలో అనంత ఆణిముత్యాలు అనే పేరుతో గ్రంథస్తం చేశారు.

అనంత ఆణిముత్యాలు

రచన : బత్తుల వెంకటరామిరెడ్డి; **వెల:** రూ. 30, **ప్రతులకు :** బత్తుల వెంకటరామిరెడ్డి, జర్నలిస్ట్, ఇ.నెం. 8/373, బి.సి.కాలనీ, గుత్తి, అనంతపురం జిల్లా - 515 401; విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

తాళికట్టించుకున్నందుకు మీ భార్య మిమ్మల్ని ప్రేమిస్తోందో.... ? భరిస్తోందో....? తెలుసుకొని నిజమైన ప్రేమను ఎలా పొందవచ్చో తెలిపే సామాజిక, మనోవైజ్ఞానిక గ్రంథం ఇది.

మీ భార్య మిమ్మల్ని ప్రేమించాలంటే

రచన : హిప్నో కమలాకర్; హిప్నో పద్మా కమలాకర్ **వెల:** రూ. 20/-; **ప్రతులకు :** జె.పి.పబ్లికేషన్స్, గాంధీనగర్, విజయవాడ; హిప్నోటిక్ హెల్త్ కేర్ 79-2-3, ప్రశాంతి ఎస్టేట్, తిలక్‌రోడ్, రాజమండ్రి.

అవగాహన లేక పసి వయస్సులోనే తల్లులవుతున్న బాలికల సంఖ్య విపరీతంగా పెరిగి పోతోంది సురక్షిత శృంగార మంటే తెలియక ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధి బారిన యువత పడు తోంది. చదువుకున్న వారికి మాత్రమే అందుబాటులో వున్న లైంగిక విజ్ఞానం సామాన్యుల వరకు, గృహిణుల వరకు చేర్చాల్సిన ఆవశ్యకత మునుపెన్నటికన్నా నేడు మరింతగా వుంది.

'A'డ్యుకేషన్

రచన : డాక్టర్ కంభంపాటి స్వయంప్రకాష్ **వెల:** రూ. 75/-; **ప్రతులకు :** ఎస్.వి.క్లినిక్ అండ్‌రీసెర్చ్ సెంటర్, 118, అమృతా విల్లే, యశోదా హాస్పిటల్ ఎదురుగా రాజ్‌భవన్ రోడ్, సోమాజీగూడ, హైదరాబాద్

అట్టే పెట్టుకున్నారని'' ఆమె పేర్కొన్నారు.

మహిళలను హింసించే వి.ఐ.పి.లపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు జంకుతున్నారని మంజు తెలిపారు. హాజీపూర్‌కు చెందిన 29ఏళ్ళ నేహ కేసు దీనికి చక్కటి వుదాహరణ. ఆమె సీతామర్హీ జిల్లాలోని పుప్రీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సునీల్ కుమార్‌ను 1996లో వివాహమాడింది. అనంతరం అతడు ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ఎంపికయ్యాడు. ఇప్పుడతను శ్రీనగర్‌లో

బీహార్ రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు మంజూప్రకాష్

సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నాడు. అప్పటినుంచి అతడు ఆమెతో సంబంధాలను తెంచుకున్నాడు. పెళ్ళి ఫొటోలన్నింటినీ తీసుకుపోయాడని నేహా తెలిపింది. హాజీపూర్ పోలీసులు ఆమెను ఆమె భర్త సమక్షంలోనే చిత్రహింసలకు గురిచేసినట్లు ఆరోపణలున్నాయి. "సుమారు పదకొండుమాసాలపాటు మా అత్తమామలు నన్ను హీనంగా చూశారని" ఆమె తెలిపింది. అనంతరం నేహ హెల్ప్‌లైన్ అనే స్వచ్ఛంద సంస్థలో చేరింది. చిత్రహింసలకు గురవుతున్న మహిళలను ఆసంస్థ రక్షిస్తుంది.

నలందా జిల్లాలోని భద్వా గ్రామానికి చెందిన సునీతా కుమారి కేసు కూడా దాదాపు యిలాంటిదే. ఐదేళ్ళ వైవాహిక జీవితం అనంతరం 1996లో ఆమె భర్త విజయ్‌కుమార్ సిన్హా ఆమెను ఇంటినుంచి గెంటేశాడు. కుమార్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు పాసై కేంద్ర ఆర్థికశాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. దానితో తనకు సునీతలో పనిలేదనుకున్నాడు.

దానితో సునీత తన భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసింది. "వారు కట్నం కింద రెండు లక్షల రూపాయలు డిమాండ్ చేశారని" ఆమె వీక్‌కు తెలిపింది. జాగో బెహన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆమె కేసును చేపట్టింది.

(ది వీక్ సౌజన్యంతో)

తప్పెవరిది?

(19వ పేజీ తరువాయి)

రాబోయాడు.

"ఆగు! నన్ను ముట్టుకున్నవో!"

"ఏందే గట్లజేస్తున్నవ్! కనిపించిన ప్రతి ఆడదాన్ని ప్రేమించటం మగోడిలచ్చనమే! దా..." అంటూ దగ్గరకురాబోయాడు. తులసమ్మ పక్కనే వున్న కొడవలందుకుంది.

"దీంతో సంపుతా!"

"ఎందుకే గంత ఫోజుకొడ్తున్నవు. నా అసుమంటోడు వచ్చి అడిగితే కాదంటున్నవులే! గింతవరకు ఏ ఒకర్తీ కాదన్లే. నీకు ఏ తక్లిప్‌గాకుండా జూసుకుంటనే! అది కిందపడేసి నా దగ్గరకు రా!"

"ఒరేయ్ ఆగరా! మొగుడు లేని ఆడదంటే గంత తక్కువనా! తిండికి లేనంత మాత్రానా గసుమంటి పనులు జేస్తరనుకుంటున్నావా! ఈ భూమ్మీద పుట్టిన ఏ ఆడది చేయదు. ఒకే మొగుడు ఒకే ఇల్లు అంటది. నీలా కావరం పట్టిన పశువులకు లొంగదురా."

"పూటకు లేక పోవచ్చుగాని, ఆత్మాభిమానం లేనోళ్ళం గాదు! ఒక్క అడుగు ముందుకేశావో నరికిసంపుతా" అంది ఆవేశంగా అపరకాళిలా ఊగుతూ.

"ఏందే! గప్పటిసంది జూస్తున్నా, ఇంటికొచ్చి అడిగితే మీదిమీదికి పోతున్నవ్" అంటూ తన కఠినమైన చేతులను తులసమ్మ భుజాలపై వేశాడు. ఇద్దరి మధ్యన పెనుగులాట. తులసమ్మ చేతిలోని కొడవలిని లాగి ఓ మూలకు విసిరాడు. ఆమెను సొంతం చేసుకోవాలనే తలంపుతో కలబడ్డాడు. తన బలాన్నంతా కూడదీసుకుంది. అయినా ఫలితం లేదు. మోకాలితో బలంగా ఒకతన్ను తన్నింది. "అమ్మా" అంటూ రెండు కాళ్ల మధ్య చేతులు పెట్టుకొని కూలబడ్డాడు. ఆ అరుపుతో నిద్రపోతున్న పిల్లలిద్దరూ లేచారు. గుడిసెబైటికి పరిగెత్తింది తులసమ్మ ఏడుస్తూ.. "లచ్చన్న.. బుచ్చన్న.. ఎల్లన్న.." అని కేకలేసింది.

తులసమ్మ ఆక్రందన అరుపులు పక్క గుడిసెల్లో పడుకున్న వారి చెవుల్లోకి దూరాయి. రెండు మూడు నిముషాల్లో తులసమ్మ గుడిసె వద్దకు చేరుకున్నారు చుట్టుపక్కల జనం. తులసమ్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది కింద కూర్చోని. జనంలోంచి నడివయసు గలావిడ తులసమ్మ దగ్గరకొచ్చి, భుజం మీద చేయివేసి "ఏమైంది"! అంది మెల్లగా నిద్రలేచిన పిల్లలూ బిక్క మొహం వేసుకొని, ఏమి జరిగిందో తెలియక, బేలగా చూస్తూ తల్లి దగ్గర నిలబడ్డారు. ఏమి చెప్పలేక ఏడుస్తూ మౌనంగా ఉండిపోయింది తులసమ్మ.

"ఏమిజరిగిందే తులసీ!" మళ్ళీ అడిగిందావిడ.

"నన్ను.... నన్ను.. కారాబు చేయబోయిండు..." అంది నేల చూపులు చూస్తూ ఏడుపు ఆపక. చుట్టూ వున్న జనం తులసమ్మ చెప్పింది విని సానుభూతిగాను, దీనంగాను చూస్తున్నారు. కొందరిలో ఆవేశం పెల్లుబికింది.

"ఎవడేవాడు!" అన్నారు ఆవేశంగా కొందరు.

"మన ఊరి పటేలూ"

ఈ మాట విన్నాక అప్పటిదాక ఆవేశంగా వున్నవారు భయంగా వెనక్కి తగ్గారు. గుడిసె నుండి ఆయాసపడుతూ మూలుగుతూ బయటికొచ్చాడు పటేలు మెల్లగా.

"ఏమయ్యా ఊరి పెద్దమనిషివి, గీసుమంటి పన్లు జేయటానికి సిగ్గు లేదు!" అంది తులసమ్మ పక్కనున్న స్త్రీ కాస్తధైర్యం చేసుకొని "చూడుండ్రి! దీనికి నాకు చాన దినాల నుండి సంబంధం వుంది. ఎన్నడూ లేంది మాసప్పుడుకు పిల్లలు గియాల నిద్రలేచిండ్రు. గా పోరగాళ్ళ ముందు అది చెడ్డదైతదని ఇట్లజేస్తుంది. దీనిమొగుడు సచ్చినప్పట్నించి అన్ని నేనే సూసుకుంటున్నా" తులసమ్మ వైపు తిరిగి "మనిద్దరికి గియాల కొత్తనానే! గిట్ల జేసినవు. నిన్న రాతిరి పైసల్ అడిగినవ్ గదూ! ఇగో తీసుకో" అంటూ జేబులోంచి చేతికొచ్చినంత డబ్బులు తీసి కూర్చున్న తులసమ్మ వొళ్ళో వేశాడు. శూన్యం లోకి చూస్తుంది తులసమ్మ. అబద్ధపు మాటల మాయజాలంతో అక్కడున్న వారిని నమ్మేటట్టు చేశాడు పటేలు.

అప్పటిదాకా తులసమ్మ మీద వున్న సానుభూతి, జాలి మాయమయి ఏహ్యభావం చోటు చేసుకుంది ఈమెను చూస్తున్న జనంలో.

"నీకెందుకే ఈ పాడుబుద్ధి వచ్చింది!" అంది గుంపులో నిలబడ్డ ఓ స్త్రీ.

"గందుకే, భగభగ మాట్లాడని దేన్నినమ్మద్దు, లోకాలను ముంచుతారు. గింతజేసి ఎంత మంచిగ ఏడుస్తోంది" అంది మరో స్త్రీ. "ఆయన అబద్ధం సెప్పిండు, నిజంగా నాకు, ఆయనకు ఏ సంబంధం లేదు. నన్ను నమ్మండి. ఏ దేవుళ్లమీద ప్రమాణం సేయమన్న జేస్తా" అంది ఏడుస్తూ చేతులు జోడించి.

"ఎందుకే! గింతదాక వచ్చినాక దాస్తవు. బయటపడ్డాక అబద్ధమాడి లాభం లేదు" అన్నాడు పటేలూ తన తప్పుని కప్పి పుచ్చుకోనేందుకు.

"నేను అప్పుడే అనుకున్నా! ఎవల్లతోని పడితే అల్లతోని ఇకిలించి మాట్లాడుతుంటేనూ" అంది పద్మ ఇదే సమయమనుకొని.

అప్పటిదాకా ఏ తప్పూ చేయని వాడిలా నిలబడ్డ పటేల్ స్వేచ్ఛగా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

"గీలాంటిది మన ఇండ్లల్లో వుంటే మన పిల్లలు చెడిపోతరు. రేపొద్దుగాల్నే ఇల్లు ఖాళీ జేయేతల్లి!" అంది ఓ స్త్రీ ఆదేశిస్తున్నట్లుగా.

తలో మాట అని అక్కడ నుండి వెళ్ళిపోయారందరూ. అక్కడ తులసమ్మ, ఆమె ఇద్దరు పిల్లలు మిగిలారు. వాళ్ళిద్దరిని దగ్గరగా హత్తుకొని బిగ్గరగా విలపించింది. తల్లికన్నీళ్ళు తుడిచి లేపి చెరో చెయ్యి పట్టుకొని గుడిసెలోనికి తీసుకెళ్ళారు. విషాదవదనాలతో తల్లికి చెరోపక్కన మౌనంగా కూర్చున్నారు చంద్రయ్య, ఎల్లయ్య. పిల్లలవైపు చూసింది. తల్లితప్పు చేసిందని, పటేలు మాటలు నిజమని నమ్ముతున్నారా పిల్లలు మనసులో అనుకుంది తులసమ్మ.

"మీరు నమ్ముతుండ్రా! పటేలు అన్నమాటలు" అంది ఏడుస్తూ ప్రశ్నగా "ఛ! మేము నమ్మమమ్మా! మా అమ్మ గురించి మాకు తెల్వదా" అన్నాడు చంద్రయ్య గర్వంగా.

"ఇక మీరు పండుండ్రి" అంది. పక్క మీదపడుకున్న వారి చూపులు తల్లినే చూస్తున్నాయి. తులసమ్మ మానసికంగా బాగా కృంగిపోయింది. తన గురించి రేపొద్దున ఈ లోకం ఏమనుకుంటుంది. నేను తప్పు చేశాననే భావిస్తుంది. పటేలు మాటే ఈ ఊళ్ళో వేదం. ప్రతి ఒక్కరికీ నాపై ఇప్పటిదాకా ఉన్న జాలి, అభిమానం పోయి ఏహ్యభావం పుడుతుంది. లోకం చూసే చూపులో మార్పు వస్తుంది. నన్ను ఇప్పుడే నమ్మని లోకం రేపు నమ్ముతుందా! ప్రతి వారి చూపులో ఏదో ఒకరకమైన భావనతో చూస్తారు. ఈ లోకం చెడ్డపని చేసిన దాన్నేనని నమ్ముతుంది. అవును. వీళ్లందరి దృష్టిలో నేను చెడిపోయినదానిని. ఏ తప్పు చేయకున్నా నన్ను నమ్మరు. నా మాట నమ్మరు. నమ్మించలేను కూడా. రేపొద్దున్న నా మొహం ఎలా చూపెట్టను ఈ లోకానికి. నా అంతరాత్మకు తెలుసు నేను తప్పు చేయలేదని, కాని ఈ లోకులు చూపులకు, చెవులకు కనిపించేదే నమ్ముతారు. దాని వెనుక విషయం వారికనవసరం. ఆలోచనల నుండి తేరుకొని లేచి పడుకున్న కొడుకుల దగ్గరకెళ్ళి పక్కన కూర్చుంది తులసమ్మ.

"పండుకోండ్రి" అంటూ ప్రేమగా ఇద్దరి తలల మీద చేయివేసి తులసమ్మ నీరు నిండిన కళ్ళతో చెరో ముద్దు ఇచ్చింది. పిల్లలిద్దరూ మెల్లమెల్లగా నిద్రలోకి జారుకున్నారు. ఆ రాత్రంతా ఆలోచనలతో గుండెలవిసేలా ఏడ్చింది.

తెల్లారినాక లోకమంతా నిద్రలేచింది. తులసమ్మ మాత్రం శాశ్వత నిద్రలోకి జారుకుంది. ★

లోకోక్తి ...

కొండబాబు

కలెక్టరేట్ ముందు భాగమంతా నినాదాలతో హోరెత్తుతోంది. వేర్వేరు శిబిరాలుగా టెంట్లు వేసి ఉన్నాయి. ఒక టెంట్‌లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మరో శిబిరంలో గ్రామసేవకులు, ఇంకో టెంట్‌లో నిరుద్యోగులు కూర్చొని ఉన్నారు.

ఆ ఊరు వచ్చిన ప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర్‌గారు వారందరికీ సంఘీభావం తెలపడానికి అక్కడకొచ్చారు. మూడు శిబిరాల వద్దా విడివిడిగా ప్రసంగించడానికి ఇబ్బంది కాబట్టి ఒకేచోట మైకు ఏర్పాటు చేశారు. ఆయన మైకు ముందుకు రాగానే నిశ్శబ్దం ఆవరించింది. చేతలు ఎలాగున్నా ఆయన ప్రసంగం ఆకట్టుకుంటుంది.

"రాష్ట్రం నిండా దరిద్రం తాండవిస్తుంటే టూరిజం అంటున్నాడు ఈ ముఖ్యమంత్రి. 'తినడానికి తిండిలేదంటే మీసాలకు సంపంగినూనె' అన్నట్టు ఎనకటి కెవడో.. అలాగుంది ఈయన వరుస."

"అన్నీ గ్లోబలైజేషన్ అంటున్నా పెద్దమనిషి పలానా పవర్ ప్రాజెక్టు విషయంలో గ్లోబల్ టెండర్లు పిలవకుండానే ఆ అమెరికా కంపెనీకి కట్టబెట్టాడు. ఎందుకు చేశావయ్యా అలాగ అంటే ఆలస్యం నివారించడానికి అంటున్నాడు. తాటి చెట్టు ఎందుకెక్కావంటే దూడగడ్డికోసమన్నట్లుంది ఈయన చెప్పే తీరు" ఇలా సాగుతోంది ఆయన ప్రసంగం. జనం మధ్యమధ్యలో చప్పట్లు కొడుతున్నారు.

* * *

నిత్యజీవితంలో తారసపడే వ్యక్తులలో కూడా చమత్కారం, మాటకారితనం ప్రదర్శించే వ్యక్తులు ఒకింత ఆకట్టుకుంటారు. వేదికలపై ప్రసంగాలలోనూ ఇలా సామెతలు వాడుతూ ఉంటే విషయమూ అవగతమవుతుంది. ప్రసంగమూ ఆకట్టుకుంటూంది. కాబట్టి సామెతకు సరళగ్రాహ్యతా, ఆకర్షణీయతా రెండూ ఉన్నాయి.

ప్రతి సామెతా తాను పుట్టిన కాలంనాటి సాంఘిక జీవన విధానాన్ని తెలియజేస్తుంది. వ్యక్తుల స్వభావాలు, అలవాట్లను ఎరుకపరుస్తుంది. ఆ తర్వాత కాలంలో అవి ఔచిత్యంగా అనిపించకపోవచ్చు. కులాలు, మతాలు, నైతిక విశ్వాసాలు, విలువలను, వృత్తులు ఇత్యాది ప్రభావాలతో, వాటినుంచి పుట్టినవే అయి ఉంటాయివి.

ఇలా కొన్ని కులాలు, వృత్తులనుంచి పుట్టిన సామెతలు ఆయా కాలాల్లో సామాజికంగా ఆయాకులాలు, వృత్తులు చూడబడిన దృష్టికి నిదర్శనం. అందులో సత్యాలు, అర్థసత్యాలు, అసత్యాలు కూడా ఉండవచ్చు - వర్గ సమాజంలో విలువలు, దృష్టీ అనేవి సమగ్రతను సంతరించుకుని ఉండవు కాబట్టి.

అంతమాత్రాన ఆయా సామెతల్లోని సామాజిక, సాంఘిక అంశాలు పరిశీలనార్హం కాదని కాదు. ఏకాలంలోనైనా వాటిని పరిశీలించి అప్పటి సామాజిక, సాంఘిక విషయాలను విశ్లేషించుకోదగ్గవవి.

ప్రపంచంలోని అన్ని నాగరిక భాషా సారస్వతాలలోనూ సామెతలు, నుడులు, నానుడులు ఉన్నాయి. పురాతనకాలం నుంచీ ఉన్నాయి. శ్రీ కృష్ణదేవరాయలు రచించిన ఆముక్తమాల్యదలో "పులి కళ్ళకలక గూర్చి ఊరి వారికేమీ జాలి" అనే సామెత కనబడుతుంది.

'సామెత' పదం ఎలా వచ్చిందో తెలుసుకున్నాం.. సామెతనే లోకోక్తి అనడం కూడా వింటాము.

'నుడికారం, జాతీయం, పలుకుబడులు అనే వాటిని ప్రదర్శించే పదాలు సామెతలకు వర్తించకపోవచ్చు కానీ, సామెత లక్షణాలను అపుడపుడూ వీటికి కూడా అన్వయం కావడం ఉంటుంది.

యయాతి చరిత్ర, ద్విపద సారంగధర కావ్యాలలో సామెతల గురించి రాసిన వాక్యాలవి.

"రాజు మగడైన వెనుకకు గాజుకడియ
మన్న సామెత నిక్కంబెయయ్యే మాకు"

"తామసించిన వాడు తామసియన్న
సామెత నిజమాయే సతిమాటలకును" ఇవీ నాదు సామెత గురించిన లోకోక్తులు. ★

పాఠక స్పందన

పెనుతుపాను రేపుతున్న విదేశీ వస్తువులు

ఫిబ్రవరి 17 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలోని కథ 'పెనుతుపాను' ఆద్యంతం ఆసక్తికరంగా చదివించింది. గ్లోబలైజేషన్ ముసుగులో కుప్పలు తెప్పలుగా వచ్చి చేరుతున్న విదేశీ వస్తువుల వల్ల దేశీయ వస్తువులకు డిమాండ్ తగ్గి తద్వారా చిన్న చిన్న పరిశ్రమలు మూతబడిపోతున్నాయి. కార్మికులకు పనిలేక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడబోతోందని హృద్యంగా హెచ్చరించిందీ పెను తుపాను. రచయితకు మా అభినందనలు. చాపకింద నీరులా విస్తరిస్తున్న విదేశీ వస్తు సంస్కృతి మనల్ని ఏ దరికి చేరుస్తుందో వేచి చూడాల్సిందే. ఈ కథను నడిపించిన తీరు అద్భుతంగా వుంది. ఈ వారం బడ్జెట్‌పై ప్రచురించిన కవర్ స్టోరీ విపులంగా, విజ్ఞానదాయకంగా వుంది. ఇంకా జీవన శైలి, గేయలహరి, బాలనేస్తాలు, పలుకుబడి వంటి శీర్షికలు మమ్మల్ని ఎంతో అలరిస్తున్నాయి.

- బట్టా రామకృష్ణ, నెల్లూరు;
- మేడూరు సత్యనారాయణ, తిరువూరు

ప్రోత్సాహంగా వుంది

ఆదివారం అనుబంధంలో ముద్రిస్తున్న బొమ్మలు నేర్చుకుందాం అనే అంశం ఆర్టు రాని వాళ్ళని చాలా ప్రోత్సహిస్తోంది. బాలనేస్తాలు, జోక్స్, మాటల కోట ఇవన్నీ మాకు ఆసక్తిదాయకంగా వున్నాయి.

- టి.దీప్తి, 8వ తరగతి, నర్సాపూర్

కథ బాగుంది

ఫిబ్రవరి 10వ తేది నాటి ఆదివారం అనుబంధంలోని 'మృత్యువు-మాతృత్వం' కథ మాటలకు మాత్రమే పరిమితమయ్యే ఆదర్శాలు మనసున్న మనిషిని ఎంతగా కలతకు గురి చేస్తాయో స్పష్టంగా ఆవిష్కరించింది. అయితే కార్పొరేట్ ఆసుపత్రులలో ధనాన్ని బట్టి ఆదరణ వుంటుందన్న విషయాన్ని, స్త్రీలకు కోరినంత డబ్బు ఇచ్చి ఇష్టం వచ్చినట్లు తిరగనివ్వడమే స్త్రీ స్వేచ్ఛగా భ్రమపడుతున్న విషయాలను మరింత విపులీకరించి వుంటే కథకు రచయిత తగిన న్యాయం చేకూర్చిన వారయ్యేవారు. కథను అసంపూర్తిగా వదిలేసిన అనుభూతి కలిగింది.

- పి.మురళీకృష్ణ, పి.ఎస్.ప్రసాద్, సామర్లకోట.